

శ్రీ నగరాల సీతారామస్వామి దేవస్థానము



శ్రీ మహాలక్ష్మి (కొత్తఅమ్మవారు) దేవస్థానము

నగరాలు పెద్దల విశేష కృషితో విజయవాడలో శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవాలయాలు నిర్మించబడ్డాయి. శతాబ్దకాలానికి పైగా చరిత్ర కల్గిన ఈ రెండు దేవాలయాలకు నగరంలో ప్రత్యేక గుర్తింపు వుంది. దేవీ నవరాత్రులలో చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో 10 రోజులు విశిష్ట అలంకారాలతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తుంది. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు లక్షల సంఖ్యలో వచ్చి దేవిని దర్శిస్తారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా కొత్తపేటలోని నగరాల రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సం కనుల పండుగగా జరుగుతుంది. ఇక్కడ నగరాల సామాజిక వర్గానికి చెందిన వారే పీటల మీద కూర్చుని స్వామివారి కళ్యాణం జరపడం విశేషం. కళ్యాణ మూర్తులను ఊరేగించడానికి సొంతరథం కూడా ఉన్నది. ప్రతి సంవత్సరం ఈ రథోత్సవం రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాము. ఇప్పుడు చిట్టినగర్‌లో శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివార్ల దేవస్థానం కూడా నగరాల పెద్దల ఆర్థిక సహాయంతో నిర్మించడం జరిగింది. ఈ దేవాలయాల పరిధిలో కొత్తపేటలో ఒక కళ్యాణ మండపం, చిట్టినగర్‌లో మరో కళ్యాణ మండపం ఉన్నాయి. నగరాల పెద్దల సమక్షమున ఈ దేవాలయాలు, కళ్యాణ మండపాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆమోదంతో నగరాల సామాజిక వర్గం ఎన్నుకున్న కమిటీ పర్యవేక్షణలో ఆధ్యాత్మిక సేవ అందించడం జరుగుతోంది. వివిధ రంగాలలో నగరాల పెద్దలు చేస్తున్న సేవలను వెబ్‌సైట్ ద్వారా అందరికీ తెలియజేసే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల సంఘం అధ్యక్షులు బాయన వెంకటరావు గారికి ధన్యవాదములు.

ఇట్లు

శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం పాలకవర్గం



భోగవల్లి వెంకటస్వామి
మాజీ అధ్యక్షులు



మరుపిళ్ళ హనుమంతరావు
అధ్యక్షులు



యాది యల్లారాజారావు
ప్రధాన కార్యదర్శి



లింగిపిల్లి అప్పారావు
కోశాధికారి